
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం 18 జూలై 2025 పేజీలు 8

File No. B/169/2025

Dated:20-02-2025.

FORM - I

NOTICE UNDER THE RULE 3 OF THE ANDHRA PRADESH ASSIGNED LANDS [PROHIBITION OF TRANSFERS] RULES, 1977

To
Smt. Shakuntala Devi W/o. Satyanarayana
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Whereas, you are found to have assigned lands specified in the schedule below:

And whereas, it has come to notice that you have transferred the said assigned land in contravention of the provisions of the Sub-Section [2] of Section 3 of the Andhra Pradesh Assigned Land [Prohibition of Transfers] Act, 1977;

And whereas, under section 4 of the Act, this land is liable to be resumed to Government for violation of provisions contained in the Section 3 of the Act;

You are hereby directed to show cause within [fifteen] 15 days of receipt of this notice as to why the assignment made to you should not be cancelled and the land be resumed to Government.

THE SCHEDULE


| Village | Sy. No. | Extent Ac-gts | Description of the land | Name of the transferee | Nature of transfer & date | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Bowrampet | 166/3 | 10-00 | Assigned Land | Sri. Janga Reddy Sri. Srinivas Reddy | By the way of construction | Violated by the way of construction |

Place : Gandimaisamma-Dundigal Mandal
Date : -02-2025.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

To
Smt. Shakuntala Devi W/o. Satyanarayana
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో తహశీల్దార్ నోటీసులు..



File No. B/169/2025

Dated:20-02-2025.

FORM - I

NOTICE UNDER THE RULE 3 OF THE ANDHRA PRADESH ASSIGNED LANDS [PROHIBITION OF TRANSFERS] RULES, 1977

To
Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Whereas, you are found to have assigned lands specified in the schedule below:

And whereas, it has come to notice that you have transferred the said assigned land in contravention of the provisions of the Sub-Section [2] of Section 3 of the Andhra Pradesh Assigned Land [Prohibition of Transfers] Act, 1977;

And whereas, under section 4 of the Act, this land is liable to be resumed to Government for violation of provisions contained in the Section 3 of the Act;

You are hereby directed to show cause within [fifteen] 15 days of receipt of this notice as to why the assignment made to you should not be cancelled and the land be resumed to Government.

THE SCHEDULE

| Village | Sy. No. | Extent Ac-gts | Description of the land | Name of the transferee | Nature of transfer & date | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Bowrampet | 166 | 2-00 | Assigned Land | Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah | By the way of construction | Violated by the way of construction |

Place : Gandimaisamma-Dundigal Mandal
Date : -02-2025.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

To
Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Copy to the Mandal Girdawar, Gandimaisamam-Dundigal Mandal to serve the Notice and return served copy.

# రూ. 100 కోట్ల భూమికి ఎసరు..?

## దుండిగల్ "తహశీల్దార్, కమిషనర్‌కి" ఆకుల సతీష్ ఫిర్యాదు..

- గతంలోనే నోటీసులచ్చిన దుండిగల్ తహశీల్దార్ సర్వే చేయడం ఏంటి.?
- సంబంధమే లేదని చెపుతున్న కమిషనర్, రైతులకు నోటీసులు జారీలో ఆంతర్యం..?
- రెవెన్యూ "ఎన్‌వోసి"ని ప్రశ్నించకుండానే.. తహశీల్దార్ సహకారం..ఒప్పందమా..?
- లోకల్‌బాడీకి సమాచారం ఇవ్వకుండానే కమిషనర్ రోడ్డు నిర్మాణ పనులు..
- ఇద్దరు అధికారుల నిర్వాకం 100 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని ధారాదత్తం..


దుండిగల్ మండలంలో అవినీతి రాజ్యమేలుతోంది..! ప్రభుత్వ భూములే లక్ష్యంగా, కోట్ల కుంభకోణానికి తెర లేపుతున్నారు..? విధులను తాకట్టు పెట్టి..? స్థానికుల ఫిర్యాదులను పక్కనపెట్టి..! ప్రభుత్వ భూములు అక్రమార్కులకి కట్టబెడుతున్నారు..! తహశీల్దార్, కమిషనర్ ఈ ఇద్దరు అధికారుల తీరు పలువురికి ఆగ్రహం తెప్పిస్తుంది.. మరోవైపు దుండిగల్ మున్సిపల్ "కమిషనర్, అండ్ టిపిఎస్" నియంతృత్వ ధోరణితో విధులు నిర్వర్తిస్తున్నారు.. అక్రమ కట్టడాలపై చర్యలు వదిలేసి, వసూళ్ళ దందా నిర్వహిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.. 2024 జూలై 3న ప్రణీత్ బిల్డర్ కామరాజు నరేంద్ర కుమార్ అక్రమ ఐదంతస్తుల నిర్మాణంపై(జీరో పర్మిషన్) గ్యాస్ కట్టర్‌లతో స్లాబులు కూల్చేసిన అక్రమ కట్టడానికి, బేరం కుదుర్చుకుని లక్షల్లో ముడుపులు స్వీకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. అందుకే ప్రణీత్ బిల్డర్స్ ఐదంతస్తుల అక్రమ నిర్మాణంలో ప్రస్తుతం యధేచ్ఛగా పనులు చేపడుతున్నారని పలు మార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా, "కమిషనర్, టిపిఎస్" నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.. ఇక బౌరంపేట్ సర్వే నెం.166 లావణి పట్టా భూమిని,అధికారులే కబ్జాకు పాల్పడి, సర్వేతో అప్పగించి.. అక్రమ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి కమిషనర్, టిపిఎస్ కీలకంగా మారారుమ..



దుండిగల్ తహశీల్దార్‌కి ఆకుల సతీష్ ఫిర్యాదు..

-2లో

- ప్రైవేట్ వెంచర్‌కి..! రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి సమర్పయామి..!
- సిఎంఓ ఎందుకు సహకరిస్తోంది..?: ఆకుల సతీష్..
- స్థానిక సంస్థకి సమాచారం ఇవ్వకుండానే శరవేగంగా రోడ్డు పనులు..
- ప్రైవేట్ వెంచర్ కోసం సెక్షన్‌లతో..! చక్రం తిప్పుతున్న ఆ ఇద్దరు అధికారులు..!
- దుండిగల్ కమిషనర్, తహశీల్దార్‌పై చర్యలకు ఆకుల సతీష్ డిమాండ్..
- నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిలో రహదారి నిర్మాణం.. డీల్ సక్సెస్..
- రూ.5 కోట్ల ఒప్పందంతో..? 5 ఎకరాల లావణి పట్టాభూమి ఖతం..?



దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి సతీష్ అండ్ టీమ్ ఫిర్యాదు..

# కేసీఆర్ పాపాల వల్లే పోలీసుల నుంచి నాకు నోటీసులు



హైదరాబాద్ పెన్ పవర్: మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. "ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి నోటీసులు వచ్చాయి. నాతో పాటు నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తాను" అని బండి సంజయ్ అన్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం..

## పలు ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నీరు

- జలమయమైన హైదరాబాద్ రోడ్లు
- రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు
- తెలంగాణలోని వివిధ జిల్లాల్లో భారీ వర్షం

-3లో



# రూ.100 కోట్ల భూమికి ఎసరు..?



ప్రభుత్వ భూమిలో నిరాటంకంగా అక్రమ నిర్మాణ పనులు..



10 ఫీట్ల బండ్ల దారి, పది రోజుల క్రితం ఇలా ఉండేది.. రోడ్డు వేయడానికి ముందు..

**మరోవైపు దుండిగల్ తహశీల్దార్‌కి ఒక ప్రత్యేకత కూడా ఉంది.. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీచేయడం, ముడుపులు పుచ్చుకోవడం, చర్యలు తీసుకోకుండా అండగా ఉండటం తహశీల్దార్‌కి వెన్నతో పెట్టిన విద్య.. ఉదాహరణకు బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు ప్రత్యేక నిదర్శనం.. సంబంధిత షెడ్డుకు 2024 మే 7న నోటీసులు ఇచ్చిన దుండిగల్ తహశీల్దార్, నేటికీ చర్యలు తీసుకోలేదు... ఈ షెడ్డు వ్యవహారంలో రూ.2 లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు కూడా వస్తున్నాయి.. అందుకే తహశీల్దార్ మతీన్ నేటికీ చర్యలు తీసుకోలేదు.. బౌరంపేట్ సర్వే నెం.166/3 అసైన్డ్ భూమిని జంగారెడ్డి శ్రీనివాస్ రెడ్డికి, విక్రయించారని "2025 ఫిబ్రవరి 20న" నోటీసులు జారీచేసిన దుండిగల్ తహశీల్దార్.. కమిషనర్ లేఖతో సర్వే నిర్వహించి, అక్రమ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కట్టబెట్టడంలో తహశీల్దార్ కీలకపాత్ర పోషించారు.. కమిషనర్ లేఖ పంపిన వెంటనే, ఎమ్మార్వో మతీన్ "రెవెన్యూ ఎన్‌వోసి" అడిగి ఉంటే ప్రభుత్వ భూమికి భద్రత ఉండేది.. కానీ అలా జరగలేదు.. రూ.5 కోట్ల ఒప్పందంలో ఎవరెవరు భాగస్వాములు ఉన్నారో ఆర్డీవో విచారణలో తేలుస్తారా..?**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 17:**

**కమిషనర్ ప్రవేటు వెంచర్ నిర్వాహకులపై ప్రత్యేక శ్రద్దతో, ఎమ్మార్వోకి లెటర్ రాయడంలో అర్థం..? ప్రభుత్వ భూమి నుంచి ప్రైవేట్ వెంచర్ రోడ్డు నిర్మాణానికి సిఎంఓ ఆఫీస్ నుంచిఫోన్‌లు వచ్చాయని చెప్పుకోవడం అధికారుల బాధ్యతా రహితం... నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం ఏంటి.. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ భూములను కాపాడాలని హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్న తరుణంలో..మరోవైపు వెంచర్‌కి రోడ్డు కోసం ఓ కాంగ్రెస్ నాయకుడు సీఎం ఆఫీస్ పేరు చెప్పి పనులు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శలు వస్తున్నాయి.. తక్షణమే దుండిగల్ కమిషనర్, తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేశారు.. .**


-

మొదటి

**పేజి తరువాయి**

దుండిగల్ మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ ఎవరెన్ని చెప్పినా వాళ్ళ రూటే సపరేటు.. ప్రభుత్వ భూముల్లో ప్రవేట్ రోడ్లుకు అధికారులు సహకారించడం.. వీరి హాబీ అంటూ బీజేపి సీనియర్ నాయకుడు ఆకుల సతీష్ ఆరోపించారు.. తహశీల్దార్ ట్రాక్ రికార్డ్ పైన ఆధారాలతో ఉదహరించినది గమనించవచ్చు.. మరోవైపు రూ.100 కోట్లు విలువైన సుమారు 05-00 ఎకరాల ప్రభుత్వ భూమిని..! ఇద్దరు ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు "రుద్ర కన్‌స్ట్రక్షన్- జేఎన్ఎస్ నిర్మాణ సంస్థ" కోసం, ధారాదత్తం చేస్తున్నారని, వెంటనే పనులు ఆపేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సతీష్ గురువారం దుండిగల్ తహశీల్దార్‌కి, మున్సిపల్ కమిషనర్‌కి విడివిడిగా ఫిర్యాదు చేశారు.. ఇద్దరు అధికారుల తీరుపై ఫిర్యాదు దారులు ఓ దశలో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బౌరంపేట్, సర్వే నెం. 166/1, 166/3 లావణి పట్టా భూమిలో అక్రమ రోడ్డు నిర్మాణంపై వెంటనే చర్యలు చేపట్టాలని సతీష్ అండ్ టీమ్ డిమాండ్ చేశారు.. రెవెన్యూ నుంచి "ఎన్‌వోసి" తీసుకోకుండానే, దాదాపు 5 ఎకరాల పైనే ప్రభుత్వ భూమిని

ప్రవేట్ వెంచర్‌కి హెచ్ఎండిఏ అనుమతులు లభించడం కోసం.. 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం మొత్తం ప్రభుత్వ భూమిలోనే జరుగుతున్నా..! రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా సహకరించడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వోకి, మున్సిపల్ కమిషనర్‌కి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 khy show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.


| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

07/5/24
Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

227 ప్రభుత్వ భూమిలో సురేందర్ రెడ్డి, షెడ్డుకు తహశీల్దార్ నోటీసు ఇచ్చి ఏడాది పైనే..




హెచ్ఎండిఏ రోడ్డుకి.. అధికారులు నిర్మిస్తున్న రోడ్డుకు సంబంధం ఏది..

## హలో.. సీఎంఓ ఆఫీస్ నుంచి.. ఫోన్‌లు నిజమేనా..?

**బౌరంపేట్ సర్వే నెం. 166/3 ప్రభుత్వ అసైన్డ్ భూమికి చెందిన రైతు శకుంతల, జంగారెడ్డి శ్రీనివాస్ రెడ్డికి 10-00 ఎకరాలు విక్రయించిన వ్యవహారంలో.. "2025 ఫిబ్రవరి 20న" అసైనీ రైతు శకుంతల దేవికి దుండిగల్ తహశీల్దార్ మతీన్ నోటీసులు జారీచేసిన అదే 166/3 ప్రభుత్వ భూమిని, మున్సిపల్ కమిషనర్ రోడ్డు విస్తరణకు, సర్వే నిర్వహించి ఇవ్వాలని తహశీల్దార్‌కి లేఖ రాయడంతో వెంటనే సర్వేచేసి అప్పగించడం వెనుక కోట్లు చేతులు మారింది నిజమేనా అంటూ సతీష్ ప్రశ్నించారు.. చర్యలపై అధికారులను ప్రశ్నించగా..! సీఎంఓ నుండి ఫోన్ వచ్చాయని అధికారులు చెప్పడం విడ్డూరమని సతీష్ తెలిపారు..**

## "రుద్ర- జేఎన్ఎస్" కన్‌స్ట్రక్షన్ కోసమే: ఎంబరి ఆంజనేయులు..!

మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ ఎన్ని పిట్ట కథలు వినిపించినా..! ఈ అక్రమ రోడ్డు నిర్మాణానికి అధికారుల అండ లేకుండా సాధ్యమేనా..? చెప్పేవాళ్ళకి, వినేవాళ్ళు మరీ లోకువ అంటే ఇదేనేమో..! సుమారు 8 ఏళ్ళుగా (2017 నుంచి) హెచ్ఎండిఏ అనుమతులకు నోచుకోకుండా..! పలువురు బిల్డర్‌లు చేతులెత్తేసిన, ప్రవేటు వెంచర్‌ల కోసం అధికారులు ఈ 40 ఫీట్ల రోడ్ల నిర్మాణానికి సహకరించడంలో..! సుమారు రూ.100 కోట్లు విలువైన, సర్వే నెం. 166/1, 166/3 లావణి పట్టాభూమిని రూ.5 కోట్లకి ఒప్పందం కుదుర్చుకున్నారని బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు ఆరోపించారు.. ప్రజా అవసరాలకు ఇబ్బంది కలిగిస్తున్న మల్లంపేట నుండి బాచుపల్లి వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడానికి సహకరించని మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, ప్రైవేట్ రోడ్లకు ఎలా సహకరిస్తారని నిలదీశారు..

# హైదరాబాద్ రాయదుర్గంలో చుక్కలు చూసిన మెట్రో ప్రయాణికులు.. ఏమైందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** నాగోల్, రాయదుర్గం రూట్?లో మెట్రో ట్రైన్ సడన్?గా ఆగిపోయింది. సాంకేతిక లోపం తలెత్తడంతో మెట్రో ట్రైన్ నిలిచిపోయింది. దీంతో ఆ ట్రైన్ లోని ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. మెట్రో రైలు నిలిచిపోవడంతో నాగోల్, రాయదుర్గం రూట్?లో మెట్రో ట్రైన్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. రాయదుర్గంలో మెట్రో సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. మెట్రో ట్రైన్ కోసం15 నిమిషాలకు పైగానే ప్రయాణికులు ఎదురుచూశారు. గతంలో కంటే సొంత వెహికల్స్ పెరగడంతో రోజూ ఎక్కడికక్కడ ట్రాఫిక్?జామ్ అవుతోంది. వర్షం పడితే హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్?లో నరకయాతన పడక తప్పని పరిస్థితి. ఈ క్రమంలో అందుబాటులో ఉన్న రూట్లలో ఎక్కువ మంది మెట్రోనే ఎక్కుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రైన్ వచ్చిన వెంటనే తోసుకుంటూ ఎక్కేస్తున్నారు. త్వరగా చేరుకోవాలనే ఆలోచనతో కొంచెం ప్లేస్ ఉన్న ఇరుక్కుని మరీ ప్రయాణిస్తున్నారు. దీంతో మెట్రో ట్రైన్లు, స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఆఫీసులకు వెళ్లి, వచ్చే సమయాల్లో మెట్రో సర్వీసులు పెంచాలని ఐటీ ఉద్యోగులు, ఇతర ప్యాసింజర్లు కోరుతున్నారు.

రాయదుర్గం నుంచి నాగోల్, ఎల్?బీ నగర్ నుంచి మియాపూర్ రూట్లలో విపరీతమైన రద్దీ ఉంటోంది. ఆఫీసులు అయిపోయాక మెట్రోలో ఇంటికి వెళ్లాలంటే కిక్కిరిసి ప్రయాణించాల్సి వస్తోంది. ట్రైన్ కోచ్?లు, సర్వీసులు పెంచాలని జనాల నుంచి మెట్రో సంస్థకు రిక్వెస్టులు వస్తూనే ఉన్నాయి. అయితే ప్యాసింజర్ల సౌకర్యం కోసం గతంలో ఐదు నిమిషాలకో రైల్ వస్తే, ఇప్పుడు మూడు నిమిషాలకు ఒకటి నడుస్తోందని మెట్రో అధికారులు చెబుతున్నారు. రద్దీ ఎక్కువున్నప్పుడు ప్యాసింజర్లు ఓపికతో మరో ట్రైన్ వచ్చే వరకు ఎదురుచూడాలని కోరుతున్నారు. హైదరాబాద్ మెట్రో ప్రస్తుతం 57 రైళ్లను నడుపుతోంది. మొత్తం 171 కోచ్?లున్నాయి. అయినా సరే.. రద్దీ పెరిగిపోవడంతో మెట్రో రైళ్లు కిటకిటలాడుతున్నాయి. హ్యూందాయ్ రోటేమ్ సంస్థ మొదటి దశలో 57 రైళ్లను హైదరాబాద్ మెట్రోకు అందించింది. 171 కోచ్?లతో కూడిన 57 రైళ్లకు రూ. 1800 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. దక్షిణ కొరియా నుంచి దిగుమతి, రవాణ ఖర్చులు అదనం అయినట్లు సమాచారం.

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. పలు ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నీరు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. దీనితో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, బోయినపల్లి, మారేడ్‌పల్లి, కాప్రా, ఈసీఐఎల్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి మొదలైన ప్రాంతాల్లో అధిక వర్షం కురిసింది. అనేక ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నీరు నిలిచిపోయింది.

పలు చోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకొని అవస్థలు పడ్డారు. తార్నాక, హబ్సిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అధికంగా ఉంది.

భారీ వర్షం కారణంగా వాహనదారుల ఇబ్బందులను తగ్గించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. హైడ్రా సిబ్బంది సైతం రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

# ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళల పథకాలు అమలు చేస్తున్నాం: మంత్రి వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:**గురువారం ( జులై 17 ) మెదక్ లో ఇందిరా మహిళాశక్తి సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి విడత నిదిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని.. వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్నామని అన్నారు మంత్రి వివేక్. ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళలకు పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన అందరికీ సర్కార్ పథకాలు ఇస్తున్నామని.. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు మంత్రి వివేక్.

మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, క్యాంటీన్లు ఇస్తున్నామని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో బీజేపీ ఎంపీలు కృషి చేయాలని అన్నారు మంత్రి వివేక్. హామీల అమలుపై ప్రతి నెల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలనలో ప్రజల సమస్యలకోసం కంకణ బద్ధులై పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయని. 60 వేల కోట్ల అప్పులు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్లకు టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని అన్నారు మంత్రి వివేక్ .ఖజానా మొత్తం ఖాళీ అయిందని.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసిందని అన్నారు మంత్రి వివేక్.పదేళ్లలో గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ నియోజకవర్గంలో

9 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు మంత్రి వివేక్. ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయని.. ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలని గరీబి హటావో స్కీం తీసుకొచ్చారని.. బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

## ఇస్లాం మతం స్వీకరించకపోతే రేప్ కేసు పెడతా... భర్తకు భార్య బెదిరింపులు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇస్లాం మతం స్వీకరించకపోతే రేప్ కేసు పెడతానంటూ భర్తను భార్య బెదిరించిన ఘటన కర్ణాటకలో చోటు చేసుకుంది.. కర్ణాటకలోని గడగ్ జిల్లాకు చెందిన విశాల్ గోకవి అనే యువకుడు ఇస్లాం మతం స్వీకరించకపోతే రేప్ కేసు పెడతానంటూ తన భార్య తెహసిన్, ఆమె బంధువులు బెదిరించారని ఆరోపించారు. తెహసిన్, తాను మూడేళ్ళుగా ప్రేమించుకున్నామని..2024 నవంబర్ 26న పెళ్లి చేసుకున్నామని తెలిపాడు విశాల్. ఆ తర్వాత 2025 ఏప్రిల్ 25న ఇస్లామిక్ సంప్రదాయం ప్రకారం రెండోసారి పెళ్లి చేసుకున్నామని.. అప్పుడు తనకు తెలియకుండా బలవంతంగా మతం మార్చారని ఆరోపించారు విశాల్. మతం మారడానికి ఒప్పుకోకుంటే.. తనపై రేప్ కేసు పెడతామని బెదిరించారని వాపోయాడు బాధితుడు. తన భార్య తరపు బంధువులు తనను మతం మారమని వేధిస్తున్నారంటూ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేశారు విశాల్. తనను మానసికంగా హింసిస్తున్నారని.. ఇస్లామిక్ ప్రార్థనలు చేయమని బలవంతం చేస్తున్నారని పేర్కొన్నాడు విశాల్. పెళ్ళికి ముందు కూడా తన భార్య బెదిరించేదని.. తనను కాదని వేరొకరిని పెళ్లి చేసుకుంటే ఆత్మహత్య చేసుకుంటానని బ్లాక్ మెయిల్ చేసేదని అంటున్నాడు విశాల్.

దఅవి పాములని చెప్పండయ్యా.. మరీ ఇలా ఉన్నారేంట్రా..? ఈ వైరల్ వీడియో వెనకున్న నిజం ఏంటంటే..

పెళ్లి తర్వాత ఆమె మామ ఇబ్రహీం సాబ్ దావల్ ఖాన్, తల్లి బేగం బాను నన్ను వారి మతంలోకి మారమని.. జమాత్ (ఇస్లామిక్ సమాజం) లో చేరమని బలవంతం చేశారని తెలిపాడు బాధితుడు. తాను రోజూ నమాజ్ చేస్తున్నానా లేదా తెహసిన్ తన మామ ద్వారా నిఘా పెట్టేదని అన్నారు బాధితుడు. ఇందుకు సంబంధించి ఫోటోలు వీడియోలు నెట్టింట వైరల్ అవ్వడంతో ఘటనపై స్పందించారు స్థానిక పోలీసులు. తమకు అధికారికంగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని.. బాధితుడి నుండి ఫిర్యాదు అందితే ఈ ఘటనను లవ్ జిహాద్ గా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు పోలీసులు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి మెమరీ లాస్... భార్య 49 రోజుల అన్వేషణ ఫలించింది!

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రేమ, నమ్మకం, నిరీక్షణల కలబోతగా నిలిచిన అనామిక, దీపక్‌ల హార్ట్ టచింగ్ కథ ఇది. ఢిల్లీలోని బంగ్లా సాహిబ్ గురుద్వారాలో 2018లో తొలిసారి కలుసుకున్న ఈ జంట, ప్రేమలో పడి వివాహం చేసుకుని బాదర్‌పూర్‌లోని ఓ చిన్న ఇంటిలో ఉన్నంతలో హ్యాపీగా ఉండేది. వారి ఆనందంపై అకస్మాత్తుగా చీకటి కమ్ముకుంది. 2025 మే 23న, దీపక్ బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన అనామిక రాత్రంతా స్నేహితులు, బంధువులకు ఫోన్ చేసినా ఫలితం లేకపోవడంతో, మరుసటి రోజు సరాయ్ ఖ్వాజా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రోజుల తరబడి దీపక్‌ను వెతికింది. తన ఉద్యోగాన్ని సైతం వదిలేసి, గురుద్వారా, స్థానిక ప్రాంతాల్లో అతని ఫోటో చూపిస్తూ గాలించింది. నిరాశలోనూ ఆమె నమ్మకాన్ని కోల్పోలేదు. తన భర్త ఎక్కడో ఒక చోట బతికే ఉంటాడని గట్టిగా విశ్వసించింది. దీపక్ ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడి, జ్ఞాపకశక్తి కోల్పోయి ఓ ఆసుపత్రిలో ఉన్నాడని అప్పటికి ఆమెకు తెలియదు. 49 రోజుల ఉత్కంఠ తర్వాత, హెడ్ కానిస్టేబుల్ నితిన్... దీపక్ ఫోటో ఆధారంగా అతడిని గుర్తించారు. వెంటనే ఆసుపత్రికి వెళ్లిన అనామిక భర్తను చూసి కన్నీటి పర్యంతమైంది. అయితే అతడు జ్ఞాపకశక్తి కోల్పోవడంతో భార్యను గుర్తుపట్టలేకపోయాడు. ప్రస్తుతం దీపక్ కోలుకుంటున్నాడు. అతడు మెమరీ లాస్ తో బాధపడుతున్నప్పటికీ, అనామిక ఓపికగా, ప్రేమతో అతన్ని సంరక్షిస్తోంది. ఇప్పుడు ఆమె కుటుంబ ఆదాయ బాధ్యతను కూడా తీసుకుంది. "కొన్ని రోజులు అతను నన్ను గుర్తుపట్టడు, అయినా నాకు నమ్మకం తిరిగి వచ్చింది" అని ఆమె దృఢంగా చెప్పింది.

## తిన్న తరువాత 2 నిమిషాల నడక : గుండె జబ్బులకు బై బై, షుగర్ కు చెక్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** రోజుకు కిలోమీటర్ల కొద్దీ నడవడం గురించి మీరు వినే ఉంటారు. కానీ కేవలం 2 నిమిషాల నడక మీకు ఎంత మేలు చేస్తుందో తెలిస్తే.. ఆశ్చర్యపోతారు. చాలా మంది మధ్యాహ్నం భోజనం తరువాత లేదా రాత్రి తిన్న తరువాత హాయిగా రిలాక్స్ అవుతుంటారు. కానీ ఇలా చేయడం వల్ల అనారోగ్యాన్ని పిలిచి పలకరించినట్లే... అవును, భోజనం తర్వాత ప్రశాంతంగా కాసేపు నడవడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు వంటి కొన్ని అనారోగ్య సమస్యలు రాకుండా సహాయపడుతుందని తెలుసా... ఈ ఉరుకుల పరుగుల జీవితంలో వర్క్ ఫ్రొం హోమ్ కల్చర్ వచ్చాక హడావిడి లైఫ్ స్టయిల్ కాస్త మారిపోయింది. దీంతో ఇంట్లో భోజనం తర్వాత సోఫాలో పడుకోవడం, ఫోన్ చూస్తూ స్క్రోల్ చేయడం లేదా ల్యాప్‌టాప్ పట్టుకొని మళ్ళీ వర్క్ స్టార్ట్ చేయడం చేస్తుంటారు. అయితే ఇలా చేయడం వల్ల నిశ్శబ్దంగా మన జీవక్రియ, రక్తంలో చక్కెర, గుండె ఆరోగ్యంతో చెలగాటమాడినట్లే...

**మినీ వాక్స్ మాయాజాలం :** భోజనం తర్వాత కూర్చోవడం సహజం. ముఖ్యంగా మీ భోజనం కార్బోహైడ్రేట్‌లతో సమృద్ధిగా ఉంటే మీరు తిన్న వెంటనే మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇందుకు ఇన్సులిన్ అవసరం, అది చక్కెరను మీ కణాలలోకి పంపుతుంది. ఇప్పుడు, మీరు భోజనం తర్వాత విశ్రాంతి తీసుకుంటుంటే, మీ కండరాలు పెద్దగా సహాయం చేయవు. అవి ఇన్ యాక్టీవ్గ ఉంటాయి, అంటే మీ శరీరం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. మెల్లిమెల్లిగా ఈ స్థిరమైన ప్రక్రియ ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. అంటే టైప్ 2 డయాబెటిస్‌కు కారణం. దీనికి తోడు కేలరీలు, చివరికి కొవ్వుగా మీ బొడ్డు చుట్టూ చేరి గుండె జబ్బుల వరకు దారి తీయవచ్చు.

**2 నిమిషాల నడక ప్రభావం:** భోజనం తర్వాత కేవలం 2 నిమిషాలు నడవడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయని అధ్యయనాలు చూపిస్తున్నాయి. ఇంత తక్కువ సమయంలో అంత ప్రభావం చూపడం దాదాపు అసాధ్యం అనిపిస్తుంది, కానీ సైన్స్ దానిని సమర్థిస్తుంది. 2022లో స్పోర్ట్స్ మెడిసిన్‌లో వచ్చిన ఒక అధ్యయనం చాల పరీక్షలను విశ్లేషించి, భోజనం తర్వాత 2 నుండి 5 నిమిషాల నడక చేసిన వ్యక్తులకు కూర్చున్న వారితో పోలిస్తే రక్తంలో చక్కెర స్థాయిలు గొప్పగా తగ్గాయని తేల్చింది.

ఎలా అలవాటు చేసుకోవాలి

టిఫిన్ తర్వాత డైరెక్ట్ వర్క్ మోడ్‌లోకి వెళ్లే బదులు మీ రోజును ప్లాన్ చేసుకునేటప్పుడు లేదా SMSలకు రిప్లయ్ ఇచ్చేటప్పుడు కాస్త అటూ ఇటూ తిరగండి.

భోజనం తర్వాత మీ ఆఫీసు చుట్టూ ఒక రౌండ్ వేయండి లేదా కాస్త బయటికి వాక్ చేయండి.

డిన్నర్ తర్వాత మీ ఫ్యామిలీతో లేదా మీ కుక్కను చిన్న నడక కోసం తీసుకెళ్లండి. ఇది రెండిటికి మంచిది.

మెట్ల మీద సాధారణ వేగంతో పైకి క్రిందికి నడవండి. దీని వల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది.

మీరు తిన్న తర్వాత ఎంత సేపు నడిస్తే అంతగా రక్తంలో చక్కెర పెరుగుదలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీకు తక్కువ టైం ఉంటె 10–15 నిమిషాలు నడవడం కూడా మంచి ఫలితాలను ఇస్తాయి. ఎక్కువగా వ్యాయామాలు, 30 రోజుల ఛాలెంజ్ వంటివి ఎక్కువగా ఈ ప్రపంచంలో ఉన్న చిన్న చిన్న కొన్ని అలవాట్ల శక్తిని తక్కువ అంచనా వేస్తాము. భోజనం తర్వాత కేవలం 2 నిమిషాలు నడవడం అనేది చాలా మందికి తెలియని గొప్ప ఆరోగ్య చిట్కా. ఇది చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ మెల్లిమెల్లిగా ఇది రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది, ఎక్కువ శక్తిని ఇస్తుంది, బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

# హైదరాబాద్ సిటీలో దంచికొడుతున్న వాన.. ఈ ఏరియాల్లో ఫుల్ ట్రాఫిక్ జాం..!

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొట్టింది. ఫిల్మ్ నగర్, మణికొండ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట్, ఖైరతాబాద్, లక్డీ కా పూల్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం దెబ్బకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఆఫీస్?లు ముగించుకుని సాయంత్రం ఇళ్లకు వెళుతున్న ఉద్యోగులు ట్రాఫిక్?లో చిక్కుకుపోయి నానా యాతన పడ్డారు. శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ ప్రాంతాలలో కూడా వర్షం కురిసింది. కేబీఆర్ పార్క్, పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టడంతో ఫుల్ ట్రాఫిక్ జాం అయింది. వాయుగుండం కారణంగా తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. గురు, శుక్ర, శనివారం.. ఈ మూడు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.

హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీచే అవకాశం ఉందని కూడా తెలిపింది. జనగాం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు మోస్తారు వర్ష సూచన చేసింది.




### హైదరాబాద్ వర్షం అప్డేట్స్:

హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం

పగలంతా ఎండ, ఉక్కపోత.. సాయంత్రానికి కమ్మేసిన కారు మేఘాలు

పగలంతా ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో గాలిలో పెరిగిన తేమశాతం

గాలిలో పెరిగిన తేమ శాతంతో నగరంలో ఏర్పడ్డ క్యూమిలో నింబస్ మేఘాలు

క్యూమిలో నింబస్ మేఘాల ప్రభావంతో నగరంలో పలు ప్రాంతాల్లో దంచి కొట్టిన వర్షం

హైదరాబాద్ సిటీకి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

ఈదురుగాళ్లు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం

ఇప్పటికే GHMC, DRF, Monsoon, హైడ్రా టీమ్స్?ను అప్రమత్తం చేసిన IMD

ఈదురు గాలులు వీచే అవకాశం ఉండడంతో ప్రజలు చెట్ల కింద, పాత భవనాల కింద ఉండొద్దని సూచన

# ఐఫోన్ల తయారీలో భారత్ రికార్డ్.. 78 శాతం ఫోన్లు అమెరికాకే..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆపిల్ ఐఫోన్ల ఉత్పత్తిలో భారత్ కొత్త మైలురాయిని అందుకుంది. 2025 మొదటి ఆరు నెలల్లో భారత్ తన ఐఫోన్ ఉత్పత్తి, ఎగుమతును ట్రంప్ టారిఫ్స్ దెబ్బకు గణనీయంగా పెంచాల్సి వచ్చింది. 2017లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్‌ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించినప్పటి నుంచి.. 2025 మొదటి అర్ధభాగంలో ఆపిల్ అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసింది. చైనా దిగుమతులపై అధికంగా అమెరికా సుంకాల నేపథ్యంలో ఆపిల్ తన గ్లోబల్ ఉత్పత్తిని విస్తరించడానికి చేస్తున్న ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన అడుగు.



మార్కెట్ పరిశోధన సంస్థ కెనాలిసిస్ నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి జూన్ మధ్య కాలంలో భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తి 53% పెరిగి.. 23.9 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. సైబర్‌మీడియా రీసెర్చ్ నివేదికల ప్రకారం.. ఐఫోన్ ఎగుమతుల పరిమాణం %ం%1 2025లో 22.88 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. ఇది గత ఏడాది 15.05 మిలియన్ల నుంచి 52% పెరుగుదలను సూచిస్తుంది. విలువ పరంగా చూస్తే.. 2025 మొదటి అర్ధభాగంలో ఆపిల్ ఇండియాలో నుంచి 22.56 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసింది. ఇది గత ఏడాది 14.71 బిలియన్ డాలర్ల కంటే గణనీయమైన పెరుగుదల ఉంది.

భారత్ నుంచి ఎగుమతి చేయబడిన ఐఫోన్‌లలో సుమారు 78% అమెరికా మార్కెట్‌కు వెళ్లాయి. దీంతో ఆపిల్ అమెరికన్ అమ్మకాలకు ఇండియా కీలక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం చేస్తుంది. ఏప్రిల్ 2025లో, భారతదేశం మొదటిసారిగా చైనాను అధిగమించి నెలకు 3.3 మిలియన్ యూనిట్లతో అమెరికాకు ఐఫోన్లను ఎగుమతి చేసింది. చైనా నుంచి కేవలం 9లక్షల ఫోన్లు మాత్రమే అమెరికాకు ఎగుమతి అయ్యాయి. దేశంలో ఐఫోన్‌ల తయారీలో ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఫాక్స్‌కాన్ భారతదేశ ఐఫోన్ ఎగుమతులలో సగానికి పైగా వాటాను కలిగి ఉంది. దీనికి తమిళనాడు, బెంగళూరులో కొత్త యూనిట్లతో తన ఉత్పత్తి సామర్థ్యాలను విస్తరించింది. ఇక టాటా ఎలక్ట్రానిక్స్ కూడా గణనీయంగా తన వాటాను పెంచుకుంది, %ం%1 2025లో భారతదేశంలో ఉత్పత్తి అయిన ఐఫోన్‌లలో 37% టాటానే తయారు చేసింది. ఈ సంఖ్య 2024లో 13% కంటే మూడింతల పెరుగుదలను ప్రస్తుతం కలిగి ఉంది.

ఆపిల్ తన సరఫరా గొలుసును మరింత బలోపేతం చేయడానికి ఐఫోన్ 17ని చైనా, భారతదేశం రెండింటిలోనూ ఏకకాలంలో తయారు చేయాలని చూస్తోంది. ఫాక్స్‌కాన్ తమిళనాడు ప్లాంట్‌లో ఇప్పటికే ట్రయల్ ఉత్పత్తి జరుగుతోంది. ఈ ఉత్పత్తి వ్యూహం స్థితిస్థాపకతను మెరుగుపరచడమే కాకుండా.. ఐఫోన్‌ను మార్కెట్‌లోకి తీసుకురావడానికి పట్టే సమయాన్ని కూడా తగ్గిస్తుంది. మొత్తంగా ఆపిల్ 2025లో భారతదేశంలో 60 మిలియన్ ఐఫోన్‌లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత సంవత్సరం 42 మిలియన్ల కంటే ఇది పెద్ద టార్గెట్ అని చెప్పుకోవాలి.

ఈ వృద్ధికి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డోనాల్డ్ ట్రంప్ అమెరికాలో అమ్ముడయ్యే ఐఫోన్‌లను అమెరికాలోనే తయారు చేయాలని.. లేకపోతే 25% సుంకాన్ని విధిస్తామని హెచ్చరించడం ఆపిల్‌కు ఒక సవాలుగా నిలుస్తుంది. ఇదే సమయంలో మరోపక్క చైనా తన ఇంజనీర్లను భారతీయ ఫాక్స్‌కాన్ ప్లాంట్ల నుంచి తిరిగి వెనక్కి తీసుకెళ్లటం ఉత్పత్తిపై ప్రభావం చూపే అవకాశం ఉందని నివేదికలు సూచిస్తున్నాయి. ఏదేమైనా ఆపిల్ భారతదేశాన్ని తన గ్లోబల్ సరఫరా గొలుసులో ఒక కీలక కేంద్రంగా మార్చడానికి కట్టుబడి ఉంది. ఈ అభివృద్ధి భారతదేశాన్ని ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పరిశ్రమలో కీలక ఆటగాళ్ల లిస్టులో చేర్చనుంది.

# రైతుల ఆదాయంపైనా ఆదాయ పన్ను.. ఆర్థిక వేత్త ఏం చెబుతున్నారంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత రైతులు సబ్సిడీల మాటున ప్రభుత్వాల నుంచి సమర్థవంతంగా పన్నులు విధించబడుతున్నారని వ్యవసాయ ఆర్థికవేత్త డాక్టర్ అశోక్ గులాటి వెల్లడించారు. వినియోగదారుల సంక్షేమం ముసుగులో విధాన వక్రీకరణలు వ్యవసాయ ఆదాయాలను అణచివేస్తూనే ఉన్నాయని హెచ్చరించారు.




భారతదేశంలో రైతులపై ఎందుకు ప్రభుత్వం ఆదాయపు పన్ను విధించటం లేదనే ప్రశ్నకు ఇంటర్వ్యూలో ఆయన బదులిచ్చారు. తాను వ్యవసాయంతో సహా అన్ని ఆదాయ మార్గాలపై పన్ను వసూళ్లను సమర్థిస్తున్నట్లు చెప్పారు. ఏ మార్గం నుంచి ఎక్కువ ఆదాయం వచ్చినా దానిపై సరైన పద్ధతిలో సరైన శాతం మేర పన్ను విధించబడాలన్నారు. వ్యవసాయం విషయంలో కూడా అంతేనని ఆయన తన మద్దతు తెలిపారు. ఇయితే ఇక్కడ ఉన్న చిక్కు ఖర్చు, ఆదాయం అనే అంశాలను లెక్కించటంలోనే ఉందన్నారు. వాటిని అంచనా వేయటం చాలా కష్టతరమని చెప్పారు.

వాస్తవానికి దేశంలోని రైతులు సమర్థవంతంగా నికర పన్నుల పరిధిలోకి వస్తున్నారన్నారు. రైతులకు సబ్సిడీలు, ఉచిత కరెంట్, రాయితీలో ఎరువులు అందిస్తున్నప్పటికీ చివరికి వాటిని అమ్ముకోనివ్వకుండా ఎగుమతులపై ఆంక్షలు పెడుతున్నారని ఆర్థిక వేత్త చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో రైతులు పండిస్తున్న పంట విలువలో దాదాపు 14 శాతం విలువ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలకు పోతుందని అన్నారు. చైనా కూడా తన రైతులను కాపాడుకునేందుకు వారికి సబ్సిడీల రూపంలో దాదాపు 14-15 శాతం సపోర్ట్ అందిస్తోంది. చైనా, జపాన్ మాదిరిగా ఇండియాలో పరిస్థితులు లేవని. నికర ప్రాతిపదికన భారతీయ రైతులు పన్ను చెల్లిస్తున్నారన్నారు. ఇదే క్రమంలో దేశంలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉత్పత్తుల ధరలను కావాలని తగ్గించే విధానాన్ని ఆర్థిక వేత్త తప్పుపట్టారు. మార్కెట్లో కేజీ రూ.42 ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను ఈ సంస్థ రూ.29కి అమ్ముతోందని.. దీంతో ధరలు అమాంతం పడిపోయి రైతులకు నష్టం జరుగుతోందని అన్నారు. మనం విదేశీ ఉత్పత్తుల డంపింగ్ ఆపేందుకు యాంటీ డంపింగ్ డ్యూటీలు పెడుతూ దేశంలోని ఎఫ్సీఐ వంటి సంస్థలు అదే పని చేయటాన్ని ప్రోత్సహించటం సరికాదన్నారు. వస్తువుల రేట్లు పెరుగుతున్నప్పుడు ఎగుమతులను నిషేధించటం వాటి రేట్లు పంట దిగుబడి ఎక్కువగా ఉండి రూపాయి రెండు రూపాయలకు పడిపోయినప్పుడు రైతులను రోడ్లపై వదిలేయటం సరైన పద్ధతి కాదని గులాటీ అన్నారు. 1960ల కాలం కోసం రూపొందించుకున్న విధానాలనే ప్రభుత్వాలు ఇప్పటికి రైతుల విషయంలో ఫాలో అవ్వటం సరైనది కాదని.. ఇప్పటికైనా కళ్లు తెరచి ప్రభుత్వాలు విధాన మార్పులను వెల్లాలన్నారు.


ఒ వ్యక్తి రూ.30 లక్షలు పెట్టి కారు కొని నడిపే స్థితిలో ఉన్నప్పుడు అలాంటి వారి కోసం ధరలు తగ్గించి కేజీ ఉల్లి మార్కెట్ కంటే తక్కువకు అందించటం దేనికని ప్రశ్నించారు. వాస్తవానికి అది రైతులకు దక్కాల్సిన ఆదాయం అని, దానిని ప్రభుత్వాలు తమ చర్యలతో అడ్డుకుంటున్నాయని అన్నారు. నేటి కాలంలో చాలా మంది సంపన్నులతో పాటు ఉన్నత వృత్తుల్లో ఉన్న డాక్టర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులు భూమిని కొంటూ వారి ఆదాయాన్ని వ్యవసాయం నుంచి వస్తున్నట్లు చూపిస్తూ పన్నులు తప్పించుకుంటున్నారని గులాటీ ఎత్తిచూపారు. తక్కువ రేటు కింద పన్ను కిందకు వ్యవసాయ అదాయాన్ని కూడా తీసుకురావటంలో తప్పేమీ లేదని అన్నారు. వ్యవసాయ ఆదాయం పన్ను రహితం అనే చట్టంలోని లొసుగులు కొందరు స్వప్రయోజనాల కోసం వినియోగించుకోవటాన్ని అరికట్టాలని ఈ సందర్భంగా అన్నారు. నల్లధనాన్ని వ్యవసాయ ఆదాయం అంటూ వైట్ చేసుకుంటున్న పెద్దల పనిపట్టాలని అన్నారు.

# కేటీఆర్, లోకేష్ డిన్నర్ మీటింగ్ అందుకేనటగా...? కాక పుట్టిస్తుందిగా?

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాజకీయాల్లో సంచలనం జరగబోతుందా? ఉప్పు, నిప్పులు కలవడానికి కారణాలేంటి? ఇదే ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీ రెండూ ఒకరంటే ఒకరికి పడవు. అది జగమెరిగిన సత్యం. కేసీఆర్, జగన్ కు, చంద్రబాబు, రేవంత్ రెడ్డిలకు మధ్య ఉన్న కెమెస్ట్రీ అందరికీ తెలుసు. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన కేసీఆర్ వేరే పార్టీ పెట్టుకుని ముఖ్యమంత్రి అయినప్పటికీ చంద్రబాబును తొలి నుంచి వ్యతిరేకించడంలో ముందుంటారు. అందుకే జగన్ కు దగ్గరయ్యారు. జగన్, కేసీఆర్ లు రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య అనేక సార్లు చర్చలు జరిగాయి. ఒకరి వద్దకు మరొకరు వెళ్లి కలుసుకుని కష్టసుఖాలను మాట్లాడుకున్నారు.

**అధికారిక సమావేశాలే...**

ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు జాతీయ స్థాయిలో పడకపోయినా, వీరిద్దరి మధ్య సత్సంబంధాలున్నాయన్నది వాస్తవం. అందుకే ఇప్పటికే ఒకసారి హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో సమావేశమై ఇరు రాష్ట్రాల మధ్య విభజన సందర్భంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకునే దిశగా చర్చలు జరిగాయి. తాజాగా ఢిల్లీలో గోదావరి, కృష్ణా నదీ జలాల వాటాపై కూడా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఎవరు అధికారంలో ఉన్నా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్య కలిగి ఉండటం అందరూ హర్షించదగ్గ విషయమే.




**ఏ అంశంపై చర్చకు...**

కానీ ఇక్కడ అర్థం కాని విషయమేంటంటే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమావేశం అవ్వడంపైనే చర్చ జరుగుతుంది. ఇది అఫిషియల్ మీటింగ్ కాదు. డిన్నర్ మీటింగ్ అని సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరువురు నేతలు యువ నేతలు కలవడంతో ఖచ్చితంగా తాజా రాజకీయాలపై చర్చ జరిగి ఉంటుందన్న అంచనాలు మాత్రం వినపడుతున్నాయి. అయితే ఏ అంశంపై చర్చించడానికి కేటీఆర్, లోకేశ్ కలిశారన్నది తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలపై వీళ్లిద్దరూ మాట్లాడుకున్నారా? అంటే రెండు పార్టీలు కలసి పోటీ చేసే అవకాశం లేదు కాబట్టి ఆ విషయం మాత్రం కాదని అందరికీ తెలుసు.

**అభ్యర్థి ఎంపికపైనేనా?**

కాకుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనే కేటీఆర్, లోకేశ్ చర్చించి ఉంటారని అంటున్నారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందినప్పుడు కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చారు. మాగంటి గోపీనాథ్ 2014లో టీడీపీ గుర్తుపై గెలిచి తర్వాత బీఆర్ఎస్ లోకి మారారు. త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాట్లాడుకునేందుకు మాత్రమే ఈ ఇద్దరు నేతలు కలిసినట్లు ప్రచారం జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ కుటుంబం నుంచి ఎవరినైనా పోటీకి దింపాలా? మరెవరైనా అభ్యర్థిని బరిలోకి దింపితే ఎలా ఉంటుందన్న దానిపై ఇద్దరి మధ్య చర్చ జరుగినట్లు తెలిసింది. కేటీఆర్, లోకేశ్ భేటీలో కేవలం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీద మాత్రమే చర్చ జరిగి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఇద్దరు యువనేతల కలయిక మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టిస్తుందనే చెప్పాలి.

# బెంగళూరులో 1.5 కిలోమీటర్ల ప్రయాణానికి 3 లీటర్ల పెట్రోల్ ఖర్చు.. ట్రాఫిక్ జామ్స్‌పై టెక్కీ ఆగ్రహం!

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇండియన్ సిలికాన్ వ్యాలీ, టెక్ రాజధాని అని పిలుచుకుంటున్న బెంగళూరు ప్రస్తుతం టెక్కీలకు చుక్కలు చూపిస్తోంది. ఎక్కువ సమయం ఉద్యోగులు ట్రాఫిక్స్ జామ్స్ లోనే గడపాల్సి రావటంపై ఆందోళనలు పెరిగిపోతున్నాయి. కనీసం తమను పట్టించుకునే వారు కూడా లేరంటూ తమ అనుభవాలను వారు పంచుకుంటున్నారు. మరికొందరైతే బెంగళూరును వదిలి వేరే నగరానికి వెళ్లటం సుఖమని అంటున్నారు.




తాజాగా బెంగళూరులోని సర్జాపూర్ ఓఆర్ఆర్ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అనుభవాన్ని ఒక టెక్కీ పంచుకున్నారు. తాను కేవలం ఒకటిన్నర కిలోమీటరు ప్రయాణం చేసేందుకు 3 లీటర్ల పెట్రోల్ ఖర్చయిందని చెప్పటం అందరినీ షాక్ కి గురిచేస్తోంది. ట్రాఫిక్ నిలిచిపోవటంతో తన కారు డ్యాష్ బోర్డు ఫొటోలో ఇంధనం ఖర్చైన తీరును సోషల్ మీడియాలో పెట్టాడు. మరో వ్యక్తి 3.3 కిలోమీటర్ల ప్రయాణానికి 45 నిమషాలు సమయం పట్టిందని ఇందుకోసం 3.3 లీటర్ల ఇంధనం ఖర్చయినట్లు పంచుకున్నారు. తన కారు సగటున 8 నుంచి 15 కిలోమీటర్లు మైలేజ్ ఇచ్చేదని.. కానీ ట్రాఫిక్ లో చిక్కుకున్నప్పుడు లీటరుకు 3 నుంచి 6 కిలోమీటర్లు కూడా రావటం లేదని అన్నాడు.

తాము గంటల తరబడి ట్రాఫిక్ జామ్ లో చిక్కుకున్నప్పుడు ఏసీ రన్నింగ్ కోసమే ఎక్కువ ఆయిల్ అయిపోతోందని వారు చెబుతున్నారు. బెంగళూరులో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలు తమ ఓర్పును పరీక్షిస్తున్నాయని.. జామ్ సమయంలో అంగుళం, అంగుళం కదులుతూ ఇంటికి చేరటం ఇబ్బందిగా ఉంటోందని అన్నారు. అయితే దీనికి ఎవ్వరూ పరిష్కరించటం లేదని అంటున్నారు.

చాలా వాహనదారులు కనీసం కిలోమీటరు వెళ్లాలన్నా లీటరుకు పైనే పెట్రోల్ ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇది వారికి భరించరాని భారంగా మారుతోందని వారు అంటున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను తట్టుకునే స్థాయిలో అసలు రోడ్లు, వంతెనలు అస్సలు లేవని నితిన్ మల్లిఖార్జున్ అనే టెక్కీ చెప్పారు. బస్సు సర్వీసులను పెంచటంతో పాటు కంపెనీలు సొంత బస్సులను తీసుకురావాలని ఉద్యోగుల రవాణా కోసం ఆయన కోరారు. తక్కువ దూరాలకు కూడా లీటర్లకు లీటర్లు పెట్రోల్, డీజిల్ మండించటం పర్యావరణానికి కూడా హాని కలిగిస్తుందని బెంగళూరు ప్రజలు అంటున్నారు. ఇదే సమయంలో ఆరోగ్యానికి, ఆర్థికంగా కూడా ఈ ధోరణి సరైనది కాదని అంటున్నారు. చాలా మంది ఈ విషయంలో ప్రభుత్వ చర్యలను నిందిస్తున్నారు. ముందు చూపు లేమి, అవసరానికి చర్యలకు ఉన్న భారీ వ్యత్యాసం నగరంలో ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తోందని వారు అంటున్నారు. ఇదే క్రమంలో మెట్రో సేవల రాకకు మరింత ఆలస్యం పరిస్థితులను రోజురోజుకూ దిగజారుస్తున్నాయని బెంగళూరులోని ఉద్యోగులు చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం




**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్ని హెచ్చరికలు జారీ చేస్తున్నా.. ఎన్ని ప్రకటనలు విడుదల చేస్తున్నా... సైబర్ క్రైమ్ లు మాత్రం ఆగడం లేదు. సైబర్ నేరగాళ్లు అమాయకులను వల వేసి మరీ ఎంచుకుని ఛీటింగ్ కు పాల్పడుతున్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో అనేక మందిని మోసం చేసిన ఘటనలు వెలుగు చూసినా అవి మాత్రం ఆగడం లేదు. తాజాగా డిజిటల్ అరెస్ట్ పేరుతో హైదరాబాద్ కు చెందిన ఒక మహిళ ఆస్తులను తాకట్టు పెట్టిన ఘటన బయటకు వచ్చింది. అయితే ఈ కేసులో ప్రముఖ నాట్యాచార్యుడు పేర్ని రాజకుమార్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

**ఆస్తులను తాకట్టు పెట్టించి...**

రాజ్ కుమార్ సైబర్ నేరగాళ్లకు ఫేక్ అకౌంట్లు అందించడంలో ముఖ్యపాత్ర పోషించారని కేసు నమోదు చేశారు. అంతేకాదు దుబాయ్ కు పారిపోతున్న సమయంలో ముంబయి ఎయిర్ పోర్టులో ఈ కేసులో మరో కీలక సూత్రధారి అల్లుడాస్ సుధాకర్ ను అరెస్ట్ చేశారు. రాజ్ కుమార్, అల్లుడాస్ సుధాకర్ లు అనేక మందిని ఇండియాలో మోసం చేశారు. వీరిద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సైబర్ నేరాలకు ఒడిగట్టారు. అనేక రాష్ట్రాల్లో వీరు అమాయకుల నుంచి సొమ్ములు దండుకుని మోసాలకు పాల్పడుతూ పబ్బం గడుపుకుంటున్నారు.

**భయపెట్టి దోచుకుని...**

పోలీసులకు అందిన సమాచారం మేరకు డిజిటల్ అరెస్ట్ అంటూ వీరిద్దరూ ఒక మహిళను బెదిరించి డిజిటల్ అరెస్ట్ అంటూ ఆమె ఆస్తులు, బంగారు ఆభరణాలను కూడా తాకట్టు పెట్టించారు. తర్వాత ఫైనాన్స్ సంస్థ ద్వారా నకిలీ ఖాతాల్లోకి మళ్లించారు. ఈ వ్యవహారంలో ముంబయికి చెందిన సైబర్ నేరగాడు సుధాకర్ ను కూడా అరెస్ట్ చేశారు. ఈ నేరగాళ్లకు సమర్పించుకున్నారు. మరో నిందితుడు గోయల్ కు సహకరించినట్లు విచారణలో వెల్లడయింది. బాధితురాలను లక్ష్యంగా చేసుకుని పాల్పడుతున్న నేరగాళ్లను అరెస్ట్ చేయడంతో ఈ ముఠా గుట్టురట్టయ్యే అవకాశాలున్నాయి.

# అవి పాములని చెప్పండయ్యా.. మరీ ఇలా ఉన్నారేంట్రా..? ఈ వైరల్ వీడియో వెనకున్న నిజం ఏంటంటే..

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్‌లో ఒక్కో పండుగకు ఒక్కో విశిష్టత ఉంది. ఒకే పండుగను ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా జరుపుకునే వైవిధ్యం కూడా మన దేశంలో చూడొచ్చు. శ్రావణమాసంలోని శుక్ల పక్షంలో వచ్చే ఐదవ రోజును నాగపంచమి పండుగగా మన దేశంలో జరుపుకుంటారు. ఆరోజున నాగ దేవత ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకుంటారు. పుట్టలో పాలు పోసి పూజిస్తుంటారు. ఇది మనకు తెలిసిన నాగ పంచమి పండుగ. అయితే.. బీహార్?లోని సమస్తిపూర్?లో నాగపంచమిని ఎలా జరుపుకుంటారో తెలిస్తే వెన్నులో వణుకు పుట్టడం ఖాయం. బీహార్ సమస్తిపూర్?లోని సింఘియా ఘాట్?లో నాగపంచమిని జరుపుకునే తీరే వేరు. చిన్నాపెద్దా తేడా లేకుండా పాములను చేత బట్టుకుని, మెడలో వేసుకుని ఊరేగింపుగా సింఘియా ఘాట్? దగ్గరకు వెళతారు. సింఘియా బజార్? లోని మాతా భగవతి ఆలయంలో పూజలతో ఇక్కడ నాగ పంచమి వేడుకలు మొదలవుతాయి. గంగానదికి ఉపనది అయిన బుర్హి గండక్ నదిలో భక్తులంతా స్నానమాచరిస్తారు. నాగపంచమి రోజుల సింఘియా ప్రాంతంలో 'పాముల మేళా' జరుగుతుంది. బుర్హి గండక్ నది తీరం నుంచి భక్తులు ఈ పాములను పట్టుకొస్తారు.



నాగ పంచమి రోజు ఆ పాములను మెడలో వేసుకుని బుర్హి గండక్ నది దగ్గరకు వెళతారు. వందల మంది చూస్తుండగా ఆ పాములను నదిలో వదులుతారు. ఆ పాములను తిరిగి నదిలో నుంచి చేతులతో, నోటితో బయటకు తీస్తారు. అలా పాములను ఆ నదిలో ముంచి తీస్తే మంచి జరుగుతుందని, నాగ దేవత తమ కోరికలను తీరుస్తుందని స్థానికులు విశ్వసిస్తారు. ఆ తంతు పూర్తి కాగానే.. ఆ పాములను నదిలో నుంచి తీసుకొచ్చి జనావాసాలకు దూరంగా అడవిలో వదిలేస్తారు.

ఇండియాలో ఈ ఒక్క ప్రాంతంలో మాత్రమే.. బీహార్?లోని సమస్తిపూర్ జిల్లాలో మాత్రమే నాగ పంచమి పండుగను ఇలా విభిన్నంగా జరుపుకుంటారు. దాదాపు వందేళ్ల నుంచి నాగపంచమిని ఇక్కడ ఇలానే జరుపుకుంటున్నారు. కాకపోతే.. ఒకప్పుడు సోషల్ మీడియా ఇంత యాక్టివ్?గా లేకపోవడం, ఇంటర్నెట్ ఇంతలా అందరికీ అందుబాటులో లేకపోవడం వల్ల ఈ తంతు గురించి పెద్దగా తెలియలేదు. ఇప్పుడు ఇన్ స్టాగ్రాంలో చిన్నాపెద్దా తేడా లేకుండా పాములను ఒట్టి చేతులతో ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యాలకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కావడం గమనార్హం.

# డిజిటల్ అరెస్ట్ తో మరో మహిళకు టోకరా.. ఇద్దరిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్...




**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్ని హెచ్చరికలు జారీ చేస్తున్నా.. ఎన్ని ప్రకటనలు విడుదల చేస్తున్నా... సైబర్ క్రైమ్ లు మాత్రం ఆగడం లేదు. సైబర్ నేరగాళ్లు అమాయకులను వల వేసి మరీ ఎంచుకుని ఛీటింగ్ కు పాల్పడుతున్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో అనేక మందిని మోసం చేసిన ఘటనలు వెలుగు చూసినా అవి మాత్రం ఆగడం లేదు. తాజాగా డిజిటల్ అరెస్ట్ పేరుతో హైదరాబాద్ కు చెందిన ఒక మహిళ ఆస్తులను తాకట్టు పెట్టిన ఘటన బయటకు వచ్చింది. అయితే ఈ కేసులో ప్రముఖ నాట్యాచార్యుడు పేర్ని రాజకుమార్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

**ఆస్తులను తాకట్టు పెట్టించి...**

రాజ్ కుమార్ సైబర్ నేరగాళ్లకు ఫేక్ అకౌంట్లు అందించడంలో ముఖ్యపాత్ర పోషించారని కేసు నమోదు చేశారు. అంతేకాదు దుబాయ్ కు పారిపోతున్న సమయంలో ముంబయి ఎయిర్ పోర్టులో ఈ కేసులో మరో కీలక సూత్రధారి అల్లుడాస్ సుధాకర్ ను అరెస్ట్ చేశారు. రాజ్ కుమార్, అల్లుడాస్ సుధాకర్ లు అనేక మందిని ఇండియాలో మోసం చేశారు. వీరిద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సైబర్ నేరాలకు ఒడిగట్టారు. అనేక రాష్ట్రాల్లో వీరు అమాయకుల నుంచి సొమ్ములు దండుకుని మోసాలకు పాల్పడుతూ పబ్బం గడుపుకుంటున్నారు.

**భయపెట్టి దోచుకుని...**

పోలీసులకు అందిన సమాచారం మేరకు డిజిటల్ అరెస్ట్ అంటూ వీరిద్దరూ ఒక మహిళను బెదిరించి డిజిటల్ అరెస్ట్ అంటూ ఆమె ఆస్తులు, బంగారు ఆభరణాలను కూడా తాకట్టు పెట్టించారు. తర్వాత ఫైనాన్స్ సంస్థ ద్వారా నకిలీ ఖాతాల్లోకి మళ్లించారు. ఈ వ్యవహారంలో ముంబయికి చెందిన సైబర్ నేరగాడు సుధాకర్ ను కూడా అరెస్ట్ చేశారు. ఈ నేరగాళ్లకు సమర్పించుకున్నారు. మరో నిందితుడు గోయల్ కు సహకరించినట్లు విచారణలో వెల్లడయింది. బాధితురాలను లక్ష్యంగా చేసుకుని పాల్పడుతున్న నేరగాళ్లను అరెస్ట్ చేయడంతో ఈ ముఠా గుట్టురట్టయ్యే అవకాశాలున్నాయి.

## మాజీ ENC మురళీధర్ రావును 7 రోజులు కస్టడీకి ఏసీబీ పిటిషన్..



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ ENC మురళీధర్ రావును 7 రోజుల కస్టడీకి కోరుతూ గురువారం ( జులై 17 ) ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఏసీబీ అధికారులు. ఈ పిటిషన్ పై శుక్రవారం ( జులై 18 ) విచారణ జరపనుంది నాంపల్లి ఏసీబీ కోర్టు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టై ప్రస్తుతం చంచల్ గూడ జైల్ లో ఉన్నారు మురళీధర్ రావు. ఏసీబీ సోదాల్లో మురళీధర్ రావుకి సంబంధించి భారీగా బినామీల పేర్లతో ఆస్తుల గుర్తించారు ఏసీబీ అధికారులు. మురళీధర్ రావు ను కస్టడీ తీసుకొని విచారిస్తే మరిన్ని అక్రమ ఆస్తులు బయటికి వచ్చే అవకాశం ఉందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన సమయంలోమురళీధర్ రావు భారీగా ఆస్తులు సంపాదించారని కోర్టుకు తెలిపారు ఏసీబీ అధికారులు.ఇదిలా ఉండగా.. మంగళవారం ( జులై 15 ) మాజీ ENC మురళీధర్ రావు, ఆయన బంధువుల నివాసాల్లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అధిక మొత్తంలో అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. మొత్తం 12 ప్రాంతాల్లో సోదాలు జరిపారు. ఈ సోదాల్లో మురళీధర్ రావు కుటుంబానికి చెందిన అనేక స్థిరాస్తులు, విలువైన వస్తువులు బయటపడ్డాయి. అందులో ఒక విల్లా కొండాపూర్‌లో, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ, బేగంపేట, కోకాపేట్?లో ఫ్లాట్లు ఉన్నాయి. కరీంనగర్, హైదరాబాద్‌లలో కమర్షియల్ బిల్డింగులు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు.

కోదాడలో ఒక అపార్ట్‌మెంట్, జహీరాబాద్‌లో సోలార్ ప్రాజెక్ట్, వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న మరో అపార్ట్‌మెంట్ ఉన్నట్టు బయటపడింది. దీనితో పాటు 11 ఎకరాల వ్యవసాయ భూమి, హైదరాబాద్‌లో 4 రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు, మోకిలాలో 6500 చదరపు గజాల భూమి ఉన్నట్టు తెలిసింది.

## అన్నదాతకు సుఖీభవ ఎప్పుడు...? ఖరీఫ్ సీజన్ ప్రారంభమయి ఇన్ని రోజులవుతున్నా?

**హైదరాబాద్ పెన్ పవర్:**ఖరీఫ్ సీజన్ ప్రారంభయినా ఇంకా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకపోవడంపై రైతులు అసంతృప్తిగా ఉన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయినా తమకు విత్తనాల కొనుగోలుకు, యూరియా, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు అవసరమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకపోవడంపై పెదవి విరుస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిదులతో కలిపి విడుదల చేయాలని నిర్ణయించడంతో కొంత ఆలస్యమవుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎవరూఆందోళన చెందాల్సిన అవసరంలేదని, అన్నదాత సుఖీభవ పథకం అర్హులైన అన్నదాతలందరికీ వర్తిస్తుందని చెబుతున్నారు.

**జులై నెల ముగుస్తున్నా...**

జులై నెల ముగుస్తున్నా ఇప్పటి వరకూ నిధులు విడుదల చేయకపోవడంతో పాటు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు చెప్పడంతో రైతులు రైతు సేవా కేంద్రాల వద్దకు, బ్యాంకుల వద్దకు పరుగులు పెడుతున్నారు. ఒకవైపు ఖరీఫ్ పనులు ప్రారంభం కావడంతో ఇటు రైతు సేవా కేంద్రాలు, బ్యాంకుల చుట్టూ తిరగలేక పోతున్నామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటి వరకూ పీఎం కిసాన్ నిధులు ఎప్పుడు జమ చేస్తారన్న విషయం చెప్పకపోవడంతో ఈ సీజన్ లో తమకు అన్నదాత సుఖీభవ పథకం నిధులు అందుతాయా? లేదా? అన్న అనుమానం అందరిలోనూ కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఖచ్చితంగా ఈ నెలలోనే జమ చేస్తామని చెబుతున్నారు.

# ముగ్గురి వద్దనే వెయ్యి కోట్లా... వీళ్లు దొరికినోళ్లు... దొరకనోళ్లు ఇంకెంత మందో?




**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం ప్రాజెక్టు కొందరు నీటిపారుదల శాఖ అధికారులకు వరంగా మారింది. కోట్ల రూపాయల నిధులను కూడబెట్టారనడానికి ఏసీబీ గత కొంతకాలంగా జరుపుతున్నదాడులతో స్పష్టమవుతుంది.ఇప్పటి వరకూ కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులందరూ కోట్లు కూడబెట్టుకున్నారు. దీన్ని బట్టిచూస్తుంటే కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులకు కాసుల వర్షం కురిపించిందని ఏసీబీ దాడుల ద్వారా అర్థమవుతుంది. ఇప్పటి వరకూ ముగ్గురు నీటి పారుదల శాఖ అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో ముగ్గురి నుంచి దాదాపు వెయ్యి కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు కనుగొన్నారంటే ఏ రేంజ్ లో అవినీతికి పాల్పడ్డారో అర్థమవుతుంది. ప్లాట్లు, ఫ్లాట్లు, వ్యవసాయ భూములు, విల్లాలు, ఖరీదైన కార్లు, బంగారం, వెండి ఆభరణాలు చూసి ఏసీబీ అధికారులే అవాక్కవుతున్నారు. ఈ రేంజ్ లో సంపాదించారంటే కాళేశ్వరం ఎంత వరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

**మురళీధరావు ఆస్తులు చూస్తే...**

నీటిపారుదలశాఖ మాజీ ఈఎన్సీ మురళీధరావు ఇంట్లో జరిపిన సోదాల్లో కోట్లాది రూపాయల అక్రమార్జన బయటపడిందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. ఆయన ఆస్తుల విలువ ఆరువందల వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లో విలువైన భూములు, ఇంటి స్థలాలలతో పాటు పవర్ ప్రాజెక్టు, ఖరీదైన ఫ్లాట్లు, ఇంటి స్థలాలు, విల్లాతో పాటు బంగారం, వెండి ఆభరణాలను ఉన్నట్లు కనుగొన్నారు. ఇక బ్యాంకు లాకర్లను కూడా తెరవాల్సి ఉంది. అది తెరిస్తే ఇంకా ఎన్ని ఆస్తులు బయటపడతాయోనంటున్నారు. హైదరాబాద్ లోని మోకిలాలో 6,500 చదరపు గజం స్థలం ఉంది. అలాగే హైదరాబాద్ శివార్లలో పదకొండు ఎకరాల సాగు భూమి కూడా ఉంది. జహీరాబాద్ లో టూ కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టు, బంజారాహిల్స్, యూసఫ్ గూడ, కోకపేట, బేగంపేట్లో నాలుగు ఫ్లాట్లు, నాలుగు ఇళ్లస్థలాలను ఉన్నట్లు సోదాల్లో ఏసీబీ అధికారులు కనుగొన్నారు.వరంగల్, కోదాడా ప్రాంతంలోనూ అపార్ట్ మెంట్లతో పాటు కొండాపూర్ లోని ఖరీదైన విల్లా ఉంది. అయితే లాకర్ ఓపెన్ చేస్తే మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశముందని భావిస్తున్నారు.

**నూనె శ్రీధర్ ఆస్తులు రెండు వందల కోట్లు...**

ఇక కొన్నాళ్ల క్రితం మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నూనె శ్రీధర్ అక్రమార్జనను కూడా ఏసీబీ అధికారులు వెలికి తీశారు కాళేశ్వరం మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉన్ననూనె శ్రీధర్ భారీగా ఆస్తులను కూడబెట్టినట్లు సోదాల్లో కనుగొన్నారు. అమీర్ పేట్ లో కమర్షియల్ కాంప్లెక్స్ తో పాటు ఇక తెల్లాపూర్ లో విల్లాతో పాటు కరీంనగర్ లో మూడు ఇళ్లు, షేక్ పేట్ లో ఒక ఫ్లాట్, ఇంకా వ్యవసాయ భూములున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. ఇవి కాకుండా కరీనంగర్, హైదరాబాద్, వరంగల్ లలో పందొమ్మిది ఓపెన్ ప్లాట్లు ఉన్నాయని ఏసీబీ దర్యాప్తులో వెల్లడయింది. దీంతో పాటు పదహారు ఎకరాల వ్యవసాయ భూమి కూడా ఉంది. ఇక కార్లు, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు కూడా ఉన్నాయి. వీటి మొత్తం ఆస్తుల విలువ రెండు వందల కోట్లకుపైగానే ఉంటుందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. లాకర్లు ఓపెన్ చేసిన తర్వాత మరిన్ని ఆస్తులు బయటపడ్డాయి.

**హరిరామ్ ఆస్తులివీ...**

కాళేశ్వరం మాజీ ఈఎన్సీ హరిరామ్ ఇంటిపై ఏసీబీ సోదాలు కొంతకాలం క్రితం జరిగాయి. హరిరాం ఇళు ,, ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. . ఈ ఆస్తుల విలువ రెండు వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేశారు. హరిరామ్ భార్య కూడా ఇంజనీరింగ్ అధికారిగా పనిచేస్తుండటంతో ఆమె ఇళ్లలోనూ తనిఖీలను నిర్వహించారు. హరిరామ్ కు శామీర్ పేట్ లో ఒక విల్లాతో పాటు, కొండాపూర్ లో విల్లా, శ్రీనగర్ కాలనీ లో ఒక ఫ్లాట్ తో పాటు మాదాపూర్ లోనూ మరొక ప్లాట్ ఉందని తేల్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోనూ కమర్షియల్ స్పేస్ ను హరిరామ్ కొనుగోలు చేసినట్లు ఏసీబీ అధికారులు కనుగొన్నారు. మర్కూక్ మండలంలో ఇరవై ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమితో పాటు, పటాన్ చెర్వులో ఇరవై కుంటల భూమి, హైదరాబాద్ లోని శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్లు ఇళ్లు, బొమ్మల రామారంలో ఒక ఫామ్ హౌస్, కుత్బుల్లా పూర్ లో ఓపెన్ ఫ్లాట్, మిర్యాలగూడలో ఒక ఫ్లాట్, మామిడితోట, రెండు బీఎండబ్ల్యూ కార్లు, బంగారు ఆభరణాలు, నగదు కూడా ఉన్నట్లు గుర్తించారు. ఇలా ముగ్గురి ఆస్తుల విలువే మార్కెట్ విలువ వెయ్యి కోట్ల రూపాయలకు పైగానే ఉండటంతో కాళేశ్వరం కాసులు కురిపించిందని చెప్పకనే చెప్పొచ్చు.

# నిజంగా సుకన్య సమృద్ధి యోజన మీ బిడ్డకు రూ.69 లక్షలు ఇవ్వదు..! ఇవే అసలు లెక్కలు!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ రోజుల్లో ఆడపిల్ల పుట్టింది అనగానే ఆమె భవిష్యత్తు ఆర్థికంగా సుస్థిరంగా, భద్రతను కలిగించాలని తల్లిదండ్రులు అనుకుంటుంటారు. ఈ క్రమంలో చాలా మంది చేసే మ్నొదటి పని సదరు బిడ్డ పేరు మీద సుకన్య సమృద్ధి యోజన పథకం ఓపెన్ చేయటమే. ప్రధానంగా భారతీయ మధ్యతరగతి కుటుంబాల్లో ఈ ఆలోచన, ప్రణాళిక ఎక్కువగా కనిపిస్తుంది. అయితే దీనిపై ఇన్వెస్ట్మెంట్ ప్లానర్ ఇచ్చిన సమాచారాన్ని కూడా వారు పరిశీలించటం ముఖ్యం.

వాస్తవానికి చాలా మంది తల్లిదండ్రులు తమ కుమార్తె పేరు మీద సుకన్య సమృద్ధి స్కీమ్ ఓపెన్ చేయటానికి కారణం గరిష్ఠంగా రూ. 69 లక్షలు రాబడిని పొందే అవకాశం ఉండటమే. అయితే ఆకర్షనీయంగా కనిపించే ఈ పెద్ద అంకెల గారడీ గురించి గురుగ్రామ్ కేంద్రంగా పనిచేస్తున్న పర్సనల్ ఫైనాన్షియల్ ప్రొఫెషనల్ గౌరవ్ ముంద్ర ఆసక్తికరమైన అంశాలను పంచుకున్నారు. 21 ఏళ్ల తర్వాత రూ. 69 లక్షలను ద్రవ్యోల్బణం పరిగణలోకి తీసుకున్న తర్వాత వాస్తవంగా ఈ రోజు రూపాయి విలువ లెక్కన కేవలం రూ. 17 లక్షల విలువను కలిగి ఉంటుందని తెలిపారు. ఇదే క్రమంలో తల్లిదండ్రులు మ్యూచువల్ ఫండ్స్ కి ప్రత్యామ్నాయంగా అయితే సుకన్య సమృద్ధి స్కీమ్ లేదా వారి పిల్లల కోసం ఎన్పీఎస్ వాత్సల్య స్కీమ్ కోసం వెళుతున్నారు. ఈ క్రమంలో సుకన్య స్కీమ్ కోసం 15 ఏళ్ల పాటు రూ.లక్ష 50వేలు వారు చెల్లిస్తున్నారు. అలాగే వాత్సల్య స్కీమ్ విషయానికి వస్తే చివరికి రూ.కోటి 40 లక్షలు వస్తాయని భావిస్తున్నప్పటికీ 21 ఏళ్ల కాలంలో ద్రవ్యోల్బణాన్ని పరిగణలోకి తీసుకుంటే అంతిమంగా దాని విలువ ఈ రోజు లెక్కల ప్రకారం రూ. 8లక్షల 40వేలకు సమానంగా మారుతుందని ఆయన హెచ్చరించారు. ఎప్పుడో పెద్ద మ్నొత్తంలో డబ్బు వస్తుందని ఆకర్షనీయంగా ఉన్న స్కీమ్స్ వాస్తవంగా ఈ రోజు లెక్కల ప్రకారం అప్పుడు పిల్లలకు రూ. 8లక్షల లేదా రూ. 17 లక్షలను అందిస్తాయి పైన పేర్కొన్న రెండు స్కీమ్స్. వాస్తవానికి ఇవి వారి అప్పటి విద్యా ఖర్చులు, పెళ్లి ఖర్చులకు సరిపోతాయా అనే అంశాన్ని కూడా తల్లిదండ్రులు ఆలోచించుకోవాలని గౌరవ్ సూచిస్తున్నారు. ప్రభుత్వ పథకాల్లో వచ్చే రాబడిని ద్రవ్యోల్బణం తినేస్తుందని, అప్పుడు వాస్తవంగా వాటి విలువ కొనుగోలు శక్తి రూపంలోకి మార్చినప్పుడు చాలా తగ్గుతుందని ఈ లెక్కలు చెబుతున్నాయి.

పిల్లలకు మంచి ఆదాయం ఇచ్చే పెట్టుబడి ప్లాన్ ఇదే..

అయితే చిల్డ్రన్ ఫోకస్డ్ మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ లో పెట్టుబడి పెట్టడం వల్ల పైన పేర్కొన్న రెండు స్కీమ్స్ కంటే మెరుగైన మ్నొత్తాన్ని పిల్లలకు భవిష్యత్తులో అందించవచ్చని గౌరవ్ సూచించారు. ఇందుకోసం వార్షికంగా 12 శాతం రిటర్న్ అందించే స్కీములో తల్లిదండ్రులు పెట్టుబడి పెడితే రెండు దశాబ్దాల తర్వాత ఆ మ్నొత్తం కోటి 40 లక్షల రూపాయలవుతుందని, పన్నుల తర్వాత రూ.కోటి 20 లక్షలు చేతికొస్తుందన్నారు. ఆ మ్నొత్తాన్ని ఇప్పటి విలువకు మార్చుకున్నా రూ. 34 లక్షలుగా దాని విలువ ఉంటుందనని పేర్కొన్నారు. ఎంత ఎక్కువ డబ్బు కోసం ప్లాన్ చేస్తున్నాం అనే దానికంటే వాస్తవంగా దాని విలువ ఎంత అనే దానిపై దృష్టి పెట్టడం ముఖ్యమని గౌరవ్ అన్నారు. అంటే ఇప్పుడు దాచే డబ్బు భవిష్యత్తులో పిల్లలకు తగిన కొనుగోలు శక్తిని అందించాలని ఆయన అంటున్నారు.